విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఫార్మశీలో నైపుణ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు అమరావతిరోడ్డులో ఉన్న హిందూ ఫార్మశీ కళాశాలలో సోనిక్స్ హ్యూమన్ క్యాపిటల్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఫార్మశీ విద్యార్థులు ఉపాధి పొందటానికి అవసరమైన నైపుణ్యాలుపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఆ సదస్సుకు సోనిక్స్ అకడమిక్ ఎగ్జిక్యూటీవ్ ఎస్.ఐశ్వీత చిదానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ఫార్మశీ విద్యార్థులు ఉత్తమ ఉపాధి పొందటానికి అవసరమైన సాంకేతిక, సాధారణ నైపుణ్యాల గురించి విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మ్.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి పెరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్, ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాలు అన్నారు. తూర్పు నియోజకవర్గం 14వ డివిజన్ డీఎస్ నగర్‌లో రెండవ రోజు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు డీఎస్ నగర్‌లోని ప్రజలు నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డొక్కా మాణిక్యవర ప్రసాద్, ముస్తఫాలు మాట్లాడుతూ పేదలకు అందుతున్న ఆర్థిక నిధులతో స్వయం ప్రతిపత్తి పెరిగి తద్వారా ఆర్థికంగా ఎదుగుతున్నారని వారు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు ఆర్థిక లోటు లేకుండా, స్వయం ఉపాధి ద్వారా ఎదుగుతున్నారని తెలిపారు.కార్పొరేటర్ వేముల జ్యోతి పద్మజ శ్రీనివాసరావు, తూర్పు వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, వైసీపీ నాయకులు పల్లెపు శ్రీనివాసరెడ్డి, గుడె నాగేశ్వరరావు, అచ్చి కిరణ్, బసవయ్య, చైనా, భువనగిరి శ్రీనివాసరావు, వేణు, అంబటి శ్రీనివాసరెడ్డి, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ మణికంఠ పాల్గొన్నారు.

రోడ్లు, కాల్వల నిర్మాణాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు కనీస అవసరాలైన రోడ్లు, కాల్వలు, తాగునీరు ఏర్పాటుకు లోటు లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలిపారు. నియోజకవర్గంలోని 15వ డివిజన్ హుస్సేన్‌నగర్ 7వ వీధులకు రూ.2కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్లు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ముస్తఫా శంఖు స్థాపన చేశారు. అదేవిధంగా 6వ డివిజన్ కొత్తపేట చిన్న ఆంజనేయస్వామి గుడి వీధిలో రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కాల్వల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, పాణ్యం మురళీ, మస్తాన్, మున్వర్, సలీమ్, టోపీబాబు, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు పెంపు

విశాలాంధ్ర, తెనాలి : పోస్టల్ పొదుపు పథకాలపై కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లు పెంచిందని ఫలితంగా అధిక వడ్డీ పొందే అవకాశం ఉందని తెనాలి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు రమేష్ చెప్పారు. ప్రజలు అవగాహన చేసుకోవాలన్నారు. టైమ్ డిపాజిట్ పథకాలపై ఏడాది కాల పరిమితి గల పొదుపు పథకంలో 5.5 శాతంగా ఉన్న వడ్డీ 6.6 శాతానికి పెరిగిందన్నారు. రెండేళ్ళకు 5.7 శాతం నుండి 6.8 శాతానికి, మూడేళ్ళకు 5.8 శాతం నుండి 6.9 శాతానికి, ఐదేళ్ళకు 6.7 శాతం నుండి 7 శాతానికి వడ్డీ రేటు పెంచినట్లు తెలిపారు. అదే రీతిలో సీనియర్ సిటిజన్స్ కూడా సేవింగ్స్ స్కీముకు వడ్డీ పెరిగినట్లు చెప్పారు. ఖాతాదారులు తమ ఖాతాకు మొబైల్ నెంబరును పోస్టాఫీసులో లింకు చేసుకోవాలని సూచించారు. ఆర్థిక భద్రత కోసం ఖాతా పుస్తకాలను తమ వద్దనే ఉంచుకోవాలన్నారు. పదేళ్ళలోపు ఆడపిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సుకన్య సంమృద్ధి ఖాతాలను తెరిచేందుకు ఈ నెల 9,10 తేదీలలో మెగా మేళ నిర్వహిస్తున్నామన్నారు. పదేళ్ళలోపు ఆడపిల్లలు కలిగిన తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పౌరాణిక రంగస్థల కళాకారుడికి సత్కారం

విశాలాంధ్ర, తెనాలి: స్థానిక పెమ్మసాని థియేటర్లో యన్‌టిఆర్ శతజయంతి సందర్భంగా ప్రముఖ ప్రముఖ పౌరాణిక రంగస్థల కళాకారులు వడ్డీ సాంబశివరావును తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి వెంకటరమణ,యలవర్తి కృష్ణ, శ్రీకాకుళం సురేష్‌బాబు, గుగ్గిలం సుబ్బారావు, శ్రీనాగం రమేష్‌లు నూతన వస్త్రాలతో, షీల్డులో బుధవారం సత్కరించారు.

అందరికీ ఆరోగ్యం చేకూర్చడమే ధ్యేయం

విశాలాంధ్ర, తెనాలి : నూతనంగా తెనాలి, కొత్తపేటలో నిర్మించిన డా.వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాలరెడ్డి బుధవారం ప్రారంభించారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్.ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, యం.ఆర్.ఒ.కె.రవిబాబు, డియం. అండ్ హెచ్‌ఓ హనుమంతరావు, డిప్యూటి డియం. అండ్ హెచ్‌ఓ అన్నపూర్ణ, డిపియంఒ సిహెచ్. రత్నమనోహర్ కేంద్రంలోని వివిధ భాగాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ అందరికి ఆరోగ్యం చేకూరలనే సంకల్పంతో వైసీపీ ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. పట్టణంలో గ్రామాల్లో కూడా హెల్త్ సెంటర్లను విస్తృతంగా ఏర్పాటు చేశామని, కొన్ని ప్రారంభించామని, మరికొన్ని నిర్మాణంలో ఉన్నవని చెప్పారు. ప్రజలు హెల్త్‌సెంటర్లను సద్వినియోగ పరచుకోవాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రప్రభుత్వం కొత్త ఒరవడిని సృష్టిస్తోందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో విధంగా లబ్ధి చేకూర్చి వారు ఆర్థిక అభ్యున్నతిని పాటించే దిశగా ఆయా పథకాలు అమలవుతున్నాయన్నారు.

కలెక్టర్ యం.వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఏదైనా ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్నట్లైతే దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యం చేయించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కువ భాగం హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసామని చెప్పారు. వైద్య సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి సేవలందిస్తారని తెలిపారు. తెనాలి ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం మాట్లాడుతూ వైద్య సహాయం అందించడంలో హెల్త్ సెంటర్లు సిద్ధంగా ఉంటాయని చెప్పారు. కమీషనర్ యం.జశ్వంతరావు కార్యక్రమాన్ని వివరించి అతిథులకు స్వాగతం పలికారు. డియం. అండ్ హెచ్‌ఓ జె.హనుమంతరావు హెల్త్ సెంటర్ల ప్రాముఖ్యతను వివరిస్తూ వైద్య సహాయాలు వెనువెంటనే చేకూర్చుతామని చెప్పారు. ఈ సందర్భంగా అంగవికలాంగురాలికి ట్రైసైకిల్ అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడిబోయిన రమేష్, అక్కిదాసు కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మోదీది నియంతృత్వ పాలన: మస్తాన్‌వలి

విశాలాంధ్ర-గుంటూరు : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ నియంతృత్వ పాలనతో దేశ ప్రజలు విసిగిపోయారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావులు అన్నారు. స్థానిక 14వ డివిజన్ అధ్యక్షులు షేక్ ఖదీర్, నగర ఉపాధ్యక్షులు సయ్యద్ జాని గోల్డ్, ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షులు షేక్ కరీమ్, రెహమాన్, మీరావలిల సంయుక్త ఆధ్వర్యంలో హాథ్ సె హాథ్ జోడో అభియాన్ పాదయాత్ర బుధవారం జరిగింది. ముఖ్యఅతిథులుగా హాజరైన మస్తాన్‌వలి, ఈశ్వరరావులు మాట్లాడుతూ బ్యాంకులలో దాచుకున్న ప్రజల సొమ్మును మోదీ ప్రభుత్వం దొంగ వ్యాపారస్తులకు కట్టబెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఒకపక్క ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తూ... మరొపక్క కులమతాల మధ్య చిచ్చు పెడుతూ చోద్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, గద్దం పాల్ విజయ్ కుమార్, అంబటి రత్తయ్య, చెన్నంశెట్టి సాంబయ్య, అహ్మద్ బాషా, బాబు రావు, సయ్యద్ సుభాని, షేక్ మీర్ మహబూబ్ అలీ హద్దు, జాని, మోషే, బిజినేపల్లి రాము, మోహన్ రావు, వి.శ్రీనివాస్, దేవరపు శ్రీనివాస్, కావూరి నాగేశ్వరరావు, షేక్ రఫీ, మల్లవరపు చిన్న, షేక్ రెహమాన్, గోళ్ళ విజయ్, రాజు, బోడపాటి శ్రీను, సలీం, సుభాని, కాలేషా, నూరుల్లా, ఇస్మాయిల్, బాబు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు ఇప్పించండి

జిల్లా రెవెన్యూ అధికారికి ఏపీ జీఈఏ నేతల విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఈరోజు వరకు జీతాలు ఇవ్వలేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా, సంఘం నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సంఘం నాయకులు రెవెన్యూ అధికారిని కలిసి వినతిపత్రమును అందజేశారు. అనంతరం చాంద్‌బాష మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు, సహకార శాఖ ఉద్యోగులు, ఆర్ అండ్ బి శాఖ ఉద్యోగులు, జలవనరుల శాఖ ఉద్యోగులకు, ఉపాధ్యాయులు, పబ్లిక్ ఇంజనీరింగ్, హెల్త్ ఎంప్లాయిస్, జ్యుడీషియల్ ఎంప్లాయిస్, రెవెన్యూ ఉద్యోగులకు, వ్యవసాయ శాఖ ఉద్యోగులలోని ఏ ఒక్క డిపార్ట్‌మెంట్ వారికి నేటి వరకు జీతాలు ఇవ్వని పరిస్థితి రావడం దుర్మార్గమన్నారు. సంఘం నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగర శాఖ సంయుక్త కార్యదర్శి భరత్‌కుమార్, కనకారావు, గురజాల సంఘ నాయకులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా నాయకులు ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీపీ మండల్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మంగళగిరిలో ఈ నెల 10న జరిగే బీపీ మండల్ 2 ఉద్యమ ర్యాలీని, 12వ తేదీన గుంటూరు నగరంలో బీపీ మండల్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలు, కులాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చుట్టుగుంట బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ బీపీ మండల్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు, మేధావులు, తదితరులు హాజరుకానున్నారని తెలిపారు. కులాలకు, పార్టీలకు, మతాలకు, సంఘాలకు అతీతంగా ఈ కార్యక్రమం జరగబోతుందని వివరించారు.

నాడు-నేడు పనులను అప్‌లోడ్ చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: నాడు-నేడు కార్యక్రమం కింద పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న పనులను ప్రతి సోమవారం ఫోటోలు తీసి ఆన్ లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత మండల విద్యాధికారులను, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులు చేసిన పనులను ప్రతి సోమవారం సాయంత్రం కల్లా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి అన్నారు. తద్వారా పనుల పురోగతి అంచనా వేయవచ్చు అన్నారు. ఫోటోలు అప్లోడ్ చేసే కార్యక్రమంలో జిల్లాను ప్రథమ వరసలో ఉంచే విధంగా కృషి చేయాలి అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో రైతులదే కీలక పాత్ర

హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ కమిషనర్ శ్రీధర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మన దేశ ఆర్థిక వ్యవస్థలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ కమిషనర్ డాక్టర్ ఎస్ఎస్ శ్రీధర్ తెలిపారు. గుంటూరులో మిర్చి రైతులకు డిజిటల్ ఆవిష్కరణలుపై బుధవారం జాతీయ వర్క్‌షాపు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. డిజిటల్ గ్రీన్ ఈ-మిర్చి ప్రాజెక్ట్ వలన ఏపీ రాష్ట్రంలో 43వేల చిన్న, సన్నకారు మిర్చి రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉద్యానవన శాఖ రైతాంగానికి అండగా నిలుస్తోందన్నారు. దృఢమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను నిర్మించటానికి, రైతులకు సహాయం చేయటానికి డాక్టర్ వైఎస్సార్ తోటబడి కార్యక్రమంతో వారి ఉత్పాధకత, ఆదాయాన్ని పెంచుతాయని చెప్పారు. డిజిటల్ గ్రీన్, బిల్, మెలిండా గేట్ ఫౌండేషన్‌ల భాగస్వామ్యంతో మరింత మంది రైతులను చేరుకునేందుకు ప్రయత్నం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ది బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ అధికారిణి డాక్టర్ శ్రీవల్లి కృష్ణన్, డిజిటల్ గ్రీన్ సహ వ్యవస్థాపకుడు అండ్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ రికిన్ గాంధీ, ఏఎంసీ చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, కంట్రీ డైరెక్టర్ కృష్ణన్ పల్లాసన్, ఇండియా డిజిటల్ గ్రీన్ ఏపీ, తెలంగాణ జిల్లా అధికారులు, 300మంది రైతులు పాల్గొన్నారు.

అమరావతి నుంచి వందే భారత్ రైళ్లను ప్రారంభించాలి

కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ జయదేవ్ అభ్యర్థన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతి నుండి వందే భారత్ రైళ్లను ప్రారంభించాలని పార్లమెంట్‌లో కేంద్రానికి గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ అభ్యర్థించారు. అత్యంత వేగవంతమైన రైలు వందే భారత్‌ను ప్రవేశపెట్టినందుకు భారతీయ రైల్వే మంత్రికి అభినందనలు తెలిపారు. ఇటీవల సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య వందేభారత్‌ను ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మనిర్భర్ భాగంలో మూడేళ్లలో ప్రవేశపెట్టనున్న 400 వందేభారత్ రైళ్లను ప్రభుత్వం తయారు చేయనున్నట్లు ప్రకటించారు. వందేభారత్ భారతదేశ సామర్థ్యానికి చిహ్నం అని, స్వదేశీయంగా హైస్పీడ్ రైళ్లను అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వ పనితీరును, సమర్థతను స్వాగతిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోనే ఏపీ కొత్త రాజధాని నుండి హైదరాబాద్, ముఖ్యమైన నగరాలకు వేగవంతమైన రైలు కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారని అన్నారు. విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు పరిస్థితి ఎలా ఉందో స్పష్టతలేదని,అమరావతి నుంచి విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై, తిరుపతి, బెంగుళూరులకు వీలైనంత త్వరగా వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వే మంత్రిని కోరుతున్నాను అని పార్లమెంట్‌లో ఎంపీ గల్లా జయదేవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్‌ఓబీలను మంజూరు చేయండి

కేంద్ర మంత్రికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థన

విశాలాంధ్ర-గుంటూరు : ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు రైల్వే గేట్ల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా అత్యవసరంగా ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలని కేంద్ర రోడ్లు, రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభ్యర్థించారు. ఈ మేరకు మంత్రికి లేఖ రాసారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో సత్తెనపల్లి నుంచి మాదిపాడు వెళ్లే మార్గంలో ఎల్‌సీ నెం.40 వద్ద, గుంటూరు-నల్లపాడు మధ్యలో ఉన్న ఎల్‌సీ నెం.497ఏ వద్ద ఆర్‌ఓబీలు అత్యవసరంగా నిర్మించాల్సి ఉందని మంత్రికి విన్నవించారు. ముఖ్యంగా గుంటూరు-నల్లపాడు గేట్ వద్ద సమస్య జటిలంగా ఉందని... దశాబ్దాలుగా ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఎంతో అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు.

వాసుదేవ సుధాకర్‌కు ఏపీఎంఈయూ నివాళి

వాసుదేవ సుధాకర్ (ఫైల్ ఫొటో)

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక రైలుపేట నివాసి అయిన నక్క వాసుదేవ సుధాకర్ (35)గత 20 సంవత్సరాలుగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో ఎంఎన్ఓగా పని చేస్తున్నారు. అయితే గత 6నెలలుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న వాసుదేవ సుధాకర్ జీజీహెచ్‌లో వైద్య సేవలు తీసుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. బుధవారం వేకువజామున ఆయన మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏపీ ఎంఈయూ)రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య యూనియన్ నాయకులతో కలిసి రైలుపేటలోని వాసుదేవ సుధాకర్ గృహానికి వెళ్ళి వాసుదేవ సుధాకర్ పార్థీవ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాసుదేవ సుధాకర్ కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో యూనియన్ బ్రాంచి అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు కుమార్ రాజా, అబ్రహాం, బి.శ్రీనివాసరావు, ఈ.శ్రీధర్, ప్రేమ్‌కుమార్, ఎ.శ్రీనివాసరావు, వి.రాంబాబులు ఉన్నారు.

అమరావతే రాజధాని

ఎంపీ ప్రశ్నకు కేంద్రం సమాధానం

విశాలాంధ్ర-గుంటూరు : పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అని కుండ బద్దలు కొట్టినట్లుగా సమాధానం ఇచ్చిందని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఒక ప్రకటనలో అన్నారు. విభజన చట్టంలోని నిబంధనల ప్రకారమే అమరావతి ఏర్పాటు అయిందని, రాజధానిని ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ ఏపీకి లేదని కేంద్రం చెప్పకనే చెప్పినట్టు అయిందన్నారు. రాజధాని మార్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 4 ప్రకారం పార్లమెంట్‌కే ఉంటుందని అన్నారు. ఈ మూడున్నారేళ్ళ పాలనలో విశాఖకు చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన ప్రాంతీయ, కుల చిచ్చురేపడానికి, రాజకీయ లబ్ధికేగాని... రాష్ట్రాభివృద్ధికి ఏమాత్రం కాదని అన్నారు. పన్నుల మోత, చార్జీల వాత, ధరల పెంపుతో జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి చేస్తున్న కుంభకోణాలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని అన్నారు. జగన్ రెడ్డి నవరత్నాలు నవమోసాలయ్యాయని ఆరోపించారు.

జీతాలు చెల్లించండి: ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు : ఉద్యోగ, ఉపాధ్యాయులకు జనవరి నెల జీతాలు వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్‌లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రభుత్వం ఇచ్చిన సౌకర్యాలతో గృహ, తదితర రుణాలు తీసుకుని సంబంధించిన చెల్లింపులు ప్రతి నెల 1వ తేదీన చెల్లించకపోతే వడ్డీతో పాటు పెనాల్టీ వేస్తారన్నారు. గత ప్రభుత్వాలు ఏవీ జీతాలు 1వ తేదీ చెల్లించకుండా లేవన్నారు. సకాలంలో పీఎఫ్, ఏపీజీఎల్ఐ, పదవీవిరమణ చెల్లింపులు చేయకపోగా కనీసం 1వ తేదీ జీతాలు చెల్లించకపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు ఒకపక్క ఆర్థిక పరిస్థితి బ్రహ్మాండంగా ఉందని చెబుతూ మరొక ప్రక్క జీతాలు చెల్లింపులు చేయకపోవడాన్ని ఏమనాలన్నారు. ఇదేపరిస్థితి కొనసాగితే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుటకు ఈ నెల 12వ తేదీ ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనాధలను ఆదుకుంటాం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: బి.ఎస్.ఆర్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఫిరంగిపురంలో నిర్మల హృదయ అనాధాశ్రమంలో అనాధులకు, భిక్షాటకులకు ఆ పార్టీ గుంటూరుజిల్లా ప్రెసిడెంట్ కవిల రాజేష్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ కె.సి.ఆర్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం పార్టీ తరుపున చేశామన్నారు. అదియేగాక ఫిరంగిపురం పట్టణంలో ఆయా దేవాలయాల వద్ద వేచి యున్న 50మంది భిక్షాటకులకు భోజనం ప్యాకెట్లు అందజేసినట్లు చెప్పారు. రానున్న కొద్ది రోజుల్లో గుంటూరు జిల్లాలో అనేక ప్రాంతాల్లో పార్టీ ఆధ్వర్యంలో తన వంతుగా పేద ప్రజలను ఆదుకొనే దిశగా ఆనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనాధులను, దిక్కులేని వారిని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలు, విద్యార్థులకు సహాయ, సహకారాలు అందించనున్నామని, అనాధులను ఆదుకోవడం అందరి బాధ్యతని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు దినేష్, వివేక్, రాకేష్, చక్రవర్తి, ప్రశాంత్, సునీల్ రిషి తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వ్యతిరేకంగా జిల్లాలో అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు ఈ నెల 9వ తేదీన నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు రైతు సంఘ నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక బ్రాడీపేటలోనే పియల్ రావు భవన్లో రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా, కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. నూటికి 70 శాతం పైగా ప్రజలు వ్యవసాయ రంగం పై ఆధారపడే జీవిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగానికి పెద్ద పేట రూపొందించాలన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని తీసుకొచ్చిన పథకాలకు నిధులు కుదించారు అన్నారు. గత బడ్జెట్ కంటే మీ బడ్జెట్లో 28 వేల కోట్లు తగ్గించారన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ రైతు కూలీ సంఘం నాయకులు గాని రాజు, సిఐటియు నాయకులు కె.శ్రీనివాసరావు, ముత్యాలరావు, ఐయఫ్ టియు నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE AT GANNAVARAM.
O.S. No. 25/2022.

Between:
Pinnamaneni Swarna Kumari - Plaintiff
AND
Machineni Koteswara Rao and another. - Defendants.

Defendant No.2: HASINI INFRASTRUCTURES, KAKINADA, REP. BY GPA Holder, Prop: Managing Partner- Saineedi Srikanth, S/o. Venkatswara Rao, Hindu, aged about 46 yrs., R/o. Plot No.45, Cross roads, TADIKONDA VILLAGE AND MANDAL, GUNTUR DISTRICT.

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాది నెం.2 కు నోటీసులు అంద జేయునిమిత్తం ది.17.02.2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు 2వ ప్రతివాది ది.17.02.2023వ తేదీన పైన సూచించిన కోర్టువారి ఎదుట ఉదయము గం.10.30 ని.లకు స్వయముగాగాని, న్యాయవాది ద్వారాగాని హాజరయి తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా:ది. 17.02.2023.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వీరమల్లు ఉమామహేశ్వరరావు, బి.కాం.యం.యల్., వాది తరపు న్యాయవాది, సాయి గణేష్ టవర్స్, 3వ ఫ్లోర్, 1వ లేన్, భాను నగర్, ఫ్లాట్ నెం. 201, బి.ఆర్.టి.ఎస్. రోడ్ దగ్గర, విజయవాడ-5200011 సెల్ నెం. 9030635697

IN THE COURT OF THE HONOURABLE SENIOR CIVIL JUDGE AT GANNAVARAM.
I.A. No. 301/2022 IN O.S. No. 25/2022.

Between:
Pinnamaneni Swarna Kumari - Petitioner
AND
Machineni Koteswara Rao and another. - Respondents

Respondent No.2

HASINI INFRASTRUCTURES, KAKINADA, REP. BY GPA Holder, Prop: Managing Partner - Saineedi Srikanth, S/o. Venkatswara Rao, Hindu, aged about 46 yrs., R/o. Plot No.45, Cross roads, TADIKONDA VILLAGE AND MANDAL, GUNTUR DISTRICT.

పైనెంబరు దావానందు పైన తెలిపిన రెస్పాండెంట్ నెం.2 కు నోటీసులు అందజేయు నిమిత్తం ది.17.02.2023 వ తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు 2వ రెస్పాండెంట్ ది.17.02.2023వ తేదీన పైన సూచించిన కోర్టువారి ఎదుట ఉదయము గం.10.30 ని.లకు స్వయముగాగాని, న్యాయవాది ద్వారా గాని హాజరయి తమకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానించెదరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా:ది. 17.02.2023.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వీరమల్లు ఉమామహేశ్వరరావు, బి.కాం.యం.యల్., పిటీషనర్ తరపు న్యాయవాది, సాయి గణేష్ టవర్స్, 3వ ఫ్లోర్, 1వ లేన్, భాను నగర్, ఫ్లాట్ నెం.201, బి.ఆర్.టి.ఎస్. రోడ్ దగ్గర, విజయవాడ-5200011 సెల్ నెం. 9030635697

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, రాజేంద్రనగర్ 2వ లైను, రంజిత గ్రాండ్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.401రు కాపురస్తులు యడ్ల శేషగిరిరావు గారి కుమారుడు యడ్ల సాంబశివరావు (సెల్ : 95505 25905) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.Z4356567 ఒరిజినల్‌ను ది.26-01-2023న జిల్లా ప్రధాన కోర్టు వద్ద గల జిరాక్సు సెంటర్‌లో ఫొటోస్టాట్ తీయించుకుని రిజిస్ట్రారు ఆఫీసుకు బైకుపై వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

లింక్‌డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింట్ డోర్ నెంబరు: 19-14-27E, పాత రాజరాజేశ్వరిపేట, విజయవాడ సిటీ, ఎన్‌టిఆర్ జిల్లా, కాపురస్తులు ప్రొద్దుకు శ్యామ్‌కుమార్, S/o. ధామస్ (లేటు) గారి స్వాధీన హక్కుభుక్తములలో గల ఆస్తి పాత రాజరాజేశ్వరిపేట డి.నెం.19-14-27E చ॥గ॥ 50 ఇంటి స్థలం అందలి జి-1 కట్టడము ది.11-10-2012 తేదీన విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కాబడిన ఆస్తికి సంబంధించిన లింకు విక్రయదస్తావేజు నెం. 3338/2009 మరియు 10281/2005 తేదీ. 6-2-2023న విజయవాడ నుండి గుంటూరుకు వచ్చి లాడ్జిసెంటర్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ నందు నా యొక్క బండిని పెట్టివెళ్ళిన సమయంలో నా బండి కవర్‌లోగల పై నెంబర్లుగల లింకు విక్రయ దస్తావేజులు పోయినవి. పై డాక్యుమెంట్‌కు సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈరోజు నుండి 7 పని దినములలోపు తెలియజేయ వలసినదిగా కోరుతున్నాము.

అమర్తలూరి రత్నప్రసాద్, చిలకా డేవిడ్‌రాజు, అడ్వకేట్స్, సెల్: 9848807790

గుంటూరు, తేది: 06-02-2023

Jocil Limited (A Subsidiary of The Andhra Sugars Limited)
CIN : L28990AP1978PLC002260
Factory & Registered Office : DOKIPARRU, GUNTUR - 522 438, A.P.
Ph: 0863 2290190 • Fax : 0863 2290090 • Email : jocil@jocil.net • Web : www.jocil.in

Jocil

EXTRACT OF STANDALONE FINANCIAL RESULTS
FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31-12-2022

(₹ in Lakhs)

Sl. No.	Particulars	Unaudited / Quarter ended			Unaudited/ Nine Months ended		Audited/ Year ended
		31-12-2022	30-09-2022	31-12-2021	31-12-2022	31-12-2021	31-03-2022
1.	Total Income from Operations	19335.39	24298.22	17254.65	72088.04	53874.39	75472.18
2.	Net Profit for the period (before Tax, Exceptional and /or Extraordinary items)	297.79	313.86	222.50	917.27	855.92	957.85
3.	Net Profit for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	297.79	313.86	222.50	917.27	855.92	957.85
4.	Net Profit for the period after Tax (after Exceptional and /or Extraodinary items)	222.84	234.86	166.50	686.39	640.48	712.67
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	56.40	351.74	26.02	497.99	1253.53	1020.05
6.	Equity Share Capital	888.12	888.12	888.12	888.12	888.12	888.12
7.	Other Equity excluding Revaluation Reserve	-	-	-	-	-	19476.49
8.	Earnings Per Share of ₹10 each - Basic and Diluted (Before and after extraordinary items) (Not annualised)	2.51	2.64	1.87	7.73	7.21	8.02

Notes :
The above is an extract of the detailed format of Quarterly Standalone Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone Financial Results are available on the Stock Exchange Website www.nseindia.com, and on the company's website www.jocil.in.

Place : Dokiparru
Date : 08-02-2023

For and on behalf of the Board of Directors
J. MURALI MOHAN
Managing Director
DIN :00114341

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

జగన్ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం: టీడీపీ

విశాలాంధ్ర, వినుకొండ: టీడీపీ కార్యాలయంలో నూజెండ్ల మండల అధ్యక్షులు మీసాల మురళీ కృష్ణ యాదవ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు జీ.వీ.ఆంజనేయులు మాట్లాడుతూ, సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు కానీ, బడుగు బలహీన వర్గాలు కానీ, కాపులు కానీ, ఏ వర్గం కూడా సంతోషంగా లేరన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారన్నారు. దళితుల 27 పథకాలను రద్దుచేసి ,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించేందుకు సమిష్టిగా పని చేయాలని సూచించారు. వంకాయలపాటి పేరయ్య,బచ్చు అంజిరెడ్డి,సోమేపల్లి బ్రహ్మయ్య ,బొట్ల అంజయ్య,రోడ్డ వీరాంజనేయరెడ్డి,కాకాని హరిబాబు,గంగినేని బాబు,కందిమల్ల వీరయ్య, బొప్పూడి.బాల వీరయ్య, ఊడికి గురవయ్య, బత్తుల గోవిందరాజులు, శేగు వెంకట అప్పారావు, బాలగురవయ్య, మందా. ఏసు, గర్నెపూడి ఈశ్వరయ్య, గుంజరి పున్నయ్య, షేక్ మస్తాన్, కిష్టం నాగమల్లేశ్వరరావు, తోట రామారావు ,తెలగోర్ల చినాంజనేయులు, నంబుల గురునాథం ,నక్క వీరారెడ్డి, గంగినేని బ్రహ్మయ్య , గంగినేని బ్రహ్మనాయుడు, జడ్డా సుబ్బారావు, ముత్తినేని నాగేశ్వరావు, జడ్డ హరిబాబు, రావులపల్లి గాలయ్య, వీర్ల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ల ఆటపై ప్రత్యేక నిఘా: సీఐ

విశాలాంధ్ర, వినుకొండ: ఇటీవల వినుకొండలో జరిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభ విజయవంతంకు సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు పట్టణ సీఐ బి అశోక్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం పడకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టామని పోలీసు యంత్రాంగం ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా కృషి చేశారన్నారు. అందుకు ప్రజలు కూడా ఎంతో సహకరించారని అన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో నెంబర్లు ఆట జోరుగా సాగుతుందని సమాచారం అందిందని ఆయా ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణంలో ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్ సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.

జాతీయ స్థాయి చౌక్ బాల్ పోటీల్లో వేద విద్యార్థులకు తృతీయ స్థానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 4, 5 తేదీలలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల చౌక్ బాల్ ఛాంపియన్ పోటీలు రంగారెడ్డి జిల్లా కొత్తూరులో జరిగాయి. బాలుర విభాగంలో జరిగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వేదవిద్యార్థుల జట్టు తృతీయ స్థానం సాధించింది. ఈ జట్టులో వేద విద్యార్థులు బాల వీరేశ్వరరావు, మోహన్ కృష్ణ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీ స్వరూప విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో రాణించుట అభినందనీయమన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ విద్య మూడవ నేత్రం లాంటిదని, క్రీడలు ఆరోగ్యదాయిని, క్రీడాస్ఫూర్తితో పోటీలలో పాల్గొనడం ఒక భాగం అయితే వాటిలో విజయం సాధించడం పట్టుదలకు ఆత్మస్థైర్యాన్ని కలుగచేస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డి.వాణి, వైస్ ప్రిన్సిపాల్ షేక్ గౌస్ పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్



విశాలాంధ్ర-ఈపూరు : రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ కావాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొండాయపాలెం గ్రామంలో మంగళవారం రాత్రి ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసరాలు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు, కరెంట్, ఆర్టీసీ చార్జీలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు. వైసీపీ మూడున్నర ఏళ్ల కాలంలో రాష్ట్రంలో ఇసుక, మద్యం మాఫియా రాజ్యమేలుతుందని, అందరి బతుకులు బాగుపడాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. లోకేష్ పాదయాత్రలో యువత పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. టీడీపీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

10, 11 తేదీల్లో తెలుగురాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో ఈ నెల 10, 11 తేదీలలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కబడ్డీ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఒప్పిచర్ల గ్రామంలో జరిగే పోతులూరి వీరబ్రహ్మం స్వాముల వారి తిరుణాళ్ల పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తమ బృంద పేర్లను కమీటీ వద్ద నమోదు చేయించుకోవాలని వారు సూచించారు. వివరాల కోసం 9398531548 నెంబరును సంప్రదించాలని వారు కోరారు.

నేడు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-కారంపూడి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశము ఎంపిపి మేకల శారదా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో జి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతు ఈ సమావేశానికి ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొనవలసినదిగా ఆయన కోరారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర, వినుకొండ: పట్టణంలోని తిమ్మాయిపాలెం రోడ్డులోని 16వ వార్డు నందు గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి కి తిరుగుతూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూన్నారు. ఈ సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ, పథకాలు పొందుతున్న లబ్ధిదారుల ముఖంలో చిరునవ్వు ను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, మన ప్రభుత్వము ద్వారా పేద ప్రజలకు అన్ని విధాలా సాయం అందిస్తున్నామని తెలియజేస్తుంటే ఎంతో ఆనందదాయకం అని అన్నారు. శాశ్వత మంచినీటి సమస్య ను పరిష్కరించామని ప్రజల నోటి వెంట వస్తుంటే మన ఎమ్మెల్యే పదవికి, ఇచ్చిన మాటకు న్యాయం చేశాము అని అన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల: స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈనెల 11న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరగనున్నట్లు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్ మధుబాబు బుధవారం తెలిపారు. జడ్జి మధుబాబు మాట్లాడుతూ కక్షి దారులు రాజీమార్గంలో సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్ వంటి కేసులను ఈ వేదికపై సులువుగా పరిష్కరించుకో వచ్చునన్నారు. రాజీ కి ముందుకొచ్చిన వారు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులకు, లేదా తమ తమ సమీప పోలీస్ స్టేషన్లలో ముందుగా కేసుల వివరాలను తెలుపుకోవాలన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,రాజీమార్గంలో కేసులు పరిష్కారం అయ్యేలా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలని ఆయన కోరారు.

మెస్ చార్జీలు పెంచకుంటే ఆందోళన

- ఏఐఎస్ఎఫ్ హెచ్చరిక
- జగన్ పాలనలో విద్య అందని ద్రాక్ష
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలుకాని జాతీయ విద్యావిధానం

విశాలాంధ్ర, వినుకొండ: నియోజకవర్గ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నిర్మాణ మహాసభలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వద్ద నుంచి శివయ్య స్తూపం వరకు వందలాదిమంది విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పులుపుల వెంకట శివయ్య భవన్లో మహాసభ నిర్వహించారు. బూదాల సాగర్ బాబు అధ్యక్షతన జరిగిన మహాసభ జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జి మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి రాకముందు తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేద విద్యార్థికి ఉన్నత విద్యనందిస్తానని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి విద్యను అందని ద్రాక్షగా చేస్తున్నారని వాపోయారు. కేంద్రం తీసుకు వచ్చినటువంటి నూతన జాతీయ విద్యా విధానాన్ని బీజేపీ అధికారం ఉన్న రాష్ట్రాల్లో అమలు చేయట్లేదని, మన రాష్ట్రంలో మాత్రం అమలుపరుస్తూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో యస్.సి, యస్.టి, బిసి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి కాస్మోటిక్, మెస్ చార్జీలను నాలుగు సంవత్సరాలుగా పెంచకుండా ఇక్కట్లకు గురి చేస్తున్నారన్నారు. రోజుకు రూ.46 లతో మూడు పూటలు పౌష్టికాహారం ఎలా అందుతుందని ప్రశ్నించారు. మెస్ చార్జీలు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఏ. మారుతీ వరప్రసాద్ మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ స్వాతంత్ర్యము కోసం పోరాడిన మహాత్మగాంధీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలను వక్రీకరిస్తూ, బ్రిటీష్ వారికి తొత్తులుగా పనిచేసిన సావర్కర్ ,గాంధీని చంపిన గాడ్సే లాంటి వారి గురించి పాఠ్యపుస్తకాలలో ముద్రించి విద్యార్థుల మనసుల్లో కాషాయ భావాలను అలవరచడానికి బీజేపీ ప్రయత్నం చేస్తున్నదని, దీనిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నేత షేక్ సుభాని మాట్లాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగం,ఉపాధి కల్పించక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తామని నమ్మబలికి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని మండిపడ్డారు. సీపీఐ ఏరియా కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిపోరాటంలో ముందుడాలని అన్నారు. మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించాలన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపుడి రాము మాట్లాడుతూ, విశాఖ ఉక్కు పరిశ్రమ ఎంతో మంది విద్యార్థుల పోరాట ఫలితంగానే సాధ్యమైనదని అన్నారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపనకు విద్యార్థులు పోరాటం చేయాలని, విద్యార్థి సమస్యల కోసం ఎ ఐ యస్ ఎఫ్ ముందుండి పోరాడాలని కోరారు.

నూతన కమిటీని ఎన్నుకొన్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా పందిళ్ల కృష్ణాజనేయులు ,కార్యదర్శిగా పులిపాటి శశికుమార్, ఉపాధ్యక్షులుగా బోయిపల్లి రాజేష్,గడిబోయిన బ్రహ్మ నాయుడు,బుదాల మరియబాబు, సహాయ కార్యదర్శులుగా చీకటి ప్రకాష్, యర్రగుంట్ల అఖిల్,పేరి సోముల అరవింద్, షేక్ నజీర్,షేక్ సుభాని,కోశాధికారిగా మెరా జోత్ కార్తీక్, కమిటీ సభ్యులుగా అల్లం బాజి,కోట దక్షిణామూర్తి, గోరిగే అశోక్ కుమార్,మెడిబోయిన శ్రీనివాసరావు, మునగాని గోపి, అద్దంకి మణి, ముప్వా గురునాథం, శివుడు నాయక్,యస్వంత్, వాసు ఎన్నికయ్యారు.పఠాన్ లాల్ ఖాన్ బొల్లాపల్లి , పిన్నెబొయిన వెంకటేశ్వర్లు,ఆర్. వందనం,బీరం కోటయ్య,ఊట్ల రామారావు పాల్గొన్నారు.

రీ సర్వేపై గ్రామ సభలు నిర్వహించండి

విశాలాంధ్ర-యడ్లపాడు : వైఎస్సార్ జగనన్న భూ హక్కు భూ రక్షా పథకంలో భాగంగా జరుగుతున్న సర్వేని వేగవంతం చేయడానికి, ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించడానికి ప్రజలకు గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాంప్రసాద్ కోరారు. బుధవారం మండల కేంద్రమైన యడ్లపాడులో తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 158 గ్రామాల్లో డోన్ ఫ్లై పూర్తయిందని వివరించారు. జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు గాను ఇంకా 30 వేల ఎకరాలు మాత్రమే సర్వే చేయవలసి ఉందన్నారు. 128 గ్రామాల్లో నోటీసులు అందజేశామని, 106 గ్రామాల్లో రి సర్వే జరుగుతుందని వివరించారు. 390 సర్వేయర్లకు తోడు మరొక 328 మంది సర్వేయర్లను నియమించామని, 450 మంది వీఆర్వోలు కూడా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు. భూ సర్వేకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా సాగుతుందని అన్నారు.

ఫేస్ వన్‌లో భాగంగా 70 గ్రామాల్లో పూర్తయినాయని 39 వేల మంది లబ్ధిదారులకు గాను 20 వేల మందికి హక్కు పత్రాలను అందజేశామని వివరించారు. ప్రజల అభ్యంతరాలను తీసుకొని సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 2023 నాటికి పూర్తి చేయాలని లక్ష్యమన్నారు. రీ సర్వేలో భాగంగా ప్రస్తుతం లబ్ధిదారుల కింద స్వాధీనంలో ఉన్న దానిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నామని ఆయా విస్తీర్ణంకు హక్కు పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామాల్లోని అసైన్డ్ భూమిని సాగు చేసుకుంటున్న వారి కింద ఆయా భూమి సాగులో ఎంత ఉందన్నది నిర్దిష్టంగా సమాచారం సేకరిస్తున్నామని, ఎవరి అనుభవంలో ఉన్న వివాదాలులేని విస్తీర్ణానికి వారికి ఈ హక్కు పత్రాలను ఇవ్వడానికి తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ అభ్యంతరాలు వెంటనే తెలియజేయాలని లేని ఎడల భవిష్యత్తులో ఇబ్బందులు రానున్నట్లు హెచ్చరించారు. నరసరావుపేట సర్వే డిఐ పార్థసారథి, యడ్లపాడు తహసీల్దార్ నాంపల్లి నాగమల్లేశ్వరరావు, మండల సర్వేయర్ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మాచర్ల నుంచి నరసరావుపేటకు బస్సు సర్వీసులు

విశాలాంధ్ర-మాచర్ల: ఈనెల 9 నుంచి మాచర్ల నుండి వయా పిడుగురాళ్ల మీదుగా జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు బస్సు సర్వీసులను ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ ఆర్ పిచ్చయ్య తెలిపారు. బుధవారం డిఎం పిచ్చయ్య మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో మాచర్ల డిపో పరిధిలోని ఆయా మండలాల ప్రజలు జిల్లా కేంద్రానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని కోరారని ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి రెంటచింతల, గురజాల, సిరిగిరిపాడు, మాచర్ల, జెట్టిపాలెంల నుండి జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు సర్వీసులను పంపేలా ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సర్వీసులు రెంటచింతల, పిడుగురాళ్ల మీదుగా నరసరావుపేట చేరుకుంటాయని అన్నారు. వివరాలను బస్టాండ్ లోని కంట్రోలర్లను సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

ఖాతాల్లో నగదు మాయం

విశాలాంధ్ర-రెంటచింతల: యూనియన్ బ్యాంకులో ఇటీవల సుమారు రూ. లక్ష రూపాయల వరకు నగదు ఖాతాల నుండి మాయం కావటంతో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. తుమ్మా జయభారత్రెడ్డికి చెందిన నగదు జనవరి 25,26,27 తేదీలలో రూ.10వేలు చొప్పున వేరొక ఖాతాకు బదలీ అయినట్లు చరవాణికి సమాచారం వచ్చింది. వెంటనే బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఖాతాను తాత్కాలికంగా నిలిపివేశారు. స్టేట్ బ్యాంకు, కెనరా బ్యాంత యూనియన్ బ్యాంకు ఖాతాల నుండి గొట్టం వెంకటరెడ్డి సొమ్ము పది రోజుల క్రితం ఒకే సమయంలో రూ 11వేలు అదృశ్యం అయినాయి. వెంటనే బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆదిశంకరరావు ఖాతాలో రూ. 7వేలు ఇటీవల మాయం అయ్యాయి. సుమారు 8 మంది నుండి లక్ష రూపాయల వరకు నగదు ఇతర ఖాతాలకు బదలీ జరిగినట్లు బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజరు విశాల్ మాట్లాడుతూ ఖాతాదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించాను. ఉన్నతాధికార్లకు తెలిపాననీ తదుపరి ఉత్తర్వులు ప్రకారం తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఏపీ సర్పంచ్‌ల సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా కొర్నెపాటి నియామకం

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరు గ్రామానికి చెందిన సర్పంచ్ కొర్నేపాటి అశోక్ కుమార్ ఏకగ్రీవంగా నియమితుల య్యారు. బుధవారం జిల్లా ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో కొర్నెపాటి అశోక్ కుమార్‌ను జిల్లా అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు బలపరచగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. జిల్లా ఉపాధ్యక్ష పదవికి ఎన్నికైన కొర్నెపాటి అశోక్ కుమార్‌ను సంఘ సభ్యులతో పాటు బ్రాహ్మణ కోడూరు గ్రామ ప్రజలు, అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం కొర్నెపాటి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పదవీ బాధ్యతలు అందుకున్న తాను సర్పంచుల సంక్షేమానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

న్యాయమూర్తుల ఆదేశాల అమలుకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించి కోర్టులలో నమోదైన కేసులకు న్యాయమూర్తులు జారీ చేస్తున్న అదేశాల అమలుకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారితో కలసి జిల్లాలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించి కోర్టులలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైకోర్టులో నమోదైన కేసులను సత్వరమే పరిష్కారించేందుకు కలెక్టరేట్ లోని లీగల్ సెల్ అధికారులకు అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. కోర్టులు ఇచ్చిన తీర్పులను కలెక్టరేట్ లోని లీగల్ సెల్ అధికారులను సమన్వయం చేసుకొని సంబంధిత శాఖల అధికారులు అమలుకు వీలయ్యే ఉత్తర్వులను నిర్దేశించిన సమయానికి కంటే ముందుగానే అమలు చేయాలని, అమలుకు వీలు లేని వాటిపై వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలన్నారు

సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎంపిపి గడ్డం బాలనాగమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎండిఓ కె.మ్యాథ్యూబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపిపి గడ్డం బాలనాగమ్మ మాట్లాడుతూ వచ్చే వేసవికాలమును దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు. పొలం పనులు ముగిసిన అనంతరం ఉపాధి హామీ పథకం కింద అర్హులైన వారందరికీ పనులు కల్పించాలని అన్నారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ జి.అంకారావు మాట్లాడుతూ రైతులు తమ పొలాలను వెబ్ ల్యాండ్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించారు. వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, విఆర్ఓలు, గ్రామకార్యదర్శులు, గ్రామసచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

అమరేశ్వరుని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-అమరావతి: అధికారులు సమన్వయంతో పనిచేసి అమరావతిలో వేంచేసిన అమరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై అన్ని శాఖ అధికారులతో సమీక్షా సమావేశ నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు స్నానాలకు, ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. భక్తితో స్వామిని దర్శించుకునే భక్తులకు అవసరమైన ఏర్పాట్ల విషయంలో రాజీపడొద్దని ఆదేశించారు. 18వ తేదీన శ్రీ బాలచాముండికా సమేత శ్రీ అమరేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవము, 20వ తేదీన స్వామి వారి దివ్య రథోత్సవం జరుగుతుందని తెలిపారు.

చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్‌కు అంతర్జాతీయ అవార్డులు

విశాలాంధ్ర, వినుకొండ: పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్ కు మూడు అంతర్జాతీయ అవార్డులు బుధవారం అందుకున్నారు. కోనసీమ చిత్రకళ పరిషత్ అమలాపురం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళ పోటీలలో 2020, 2021, 2022 సంవత్సరాలకు గాను వరుసగా మూడు "అమరావతి చిత్రకళారత్న" గోల్డెన్ లోటస్" అవార్డులు అందుకొని చరిత్ర సృష్టించారు. రాజకీయ నాయకులు, ప్రముఖులు, పాస్టర్లు , కవులు కళాకారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పలు సంస్థల వారు జస్టిస్ ను అభినందించారు.

దళితుడిపై దాడి దుర్మార్గం

విశాలాంధ్ర, వినుకొండ: నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామానికి చెందిన దళిత యువకుడు ధూపాటి ఎర్రకోటయ్యపై అదే గ్రామానికి చెందిన వైసీపీ నేత లక్కిరెడ్డి నరసింహారెడ్డి కుటుంబం దాడి చేసి గాయపరచడం దుర్మార్గమని టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఎర్రకోటయ్యకు జరిగిన అన్యాయాన్ని కుటుంబ సభ్యులు బుధవారం ఆంజనేయులుకు వివరించారు. సొసైటీ చేపల చెరువు కాపలాదారుడుగా ఉంటున్న ఎర్రకోటయ్య రోజు మాదిరిగానే చెరువుకు వెళ్ళొస్తుండగా ఈ వైపు మీకు దారి లేదు నడవడానికి వీల్లేదు అంటూ లక్కిరెడ్డి నరసింహారెడ్డి, భార్య కోటేశ్వరమ్మ, బావమరిది కోటిరెడ్డి, అత్త ఆళ్ల కొండమ్మ దౌర్జన్యానికి పాల్పడి దాడి చేసి గాయపరచడం దుర్మార్గమన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని జీవి అన్నారు.

విద్యుత్ సమస్యలు తక్షణం పరిష్కరించండి

విశాలాంధ్ర-దుర్గి : వినియోగదారులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విద్యుత్ శాఖ గుంటూరు ఎస్ఈ ఎ.మురలీకృష్ణ యాదవ్ సిబ్బందిని ఆదేశించారు. దుర్గి సబ్ స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. మరమ్మత్తు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పాత స్తంభాలు తొలిగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద ఎస్‌సీపీ బాక్స్‌లు ఏర్పాటుతో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. దీంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. రైతులు తమ పొలాలలో సొంత నిర్ణయాలతో విద్యుత్ మరమ్మతులు చేసుకోవద్దని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు ప్రస్తుత బిల్లులు చెల్లించాలని, బకాయిలు నూరు శాతం వసూళ్లు చేయాలని సూచించారు. ఈ జె.హరిబాబు, ఏడీఈ. ఎ.రామయ్య, ఏఈ ఎం.రాంబాబు, ఎల్ఎం జి.గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు చట్టసభలో చోటు కల్పించాలి

విశాలాంధ్ర-యడ్లపాడు : రానున్న శాసనమండలి ఖాళీలలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించాలని ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాదెండ్ల సుందర బాబు ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులను దేవాలయ పాలకమండలిలో సభ్యులుగా తప్పనిసరిగా స్థానం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఒక ఆర్డినెన్స్ చేశారని, అయితే ఇలా చోటు కల్పించడం వలన తమ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడవని ఇది కేవలం రాజకీయ పార్టీల లబ్ధి కోసమే చేశారని విమర్శించారు. కేశఖండనశాలల్లో నా ఈ బ్రాహ్మణులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానం చేశారని, అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని దుయ్యబట్టారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించలేదని విమర్శించారు. నాయి బ్రాహ్మణులకు రాబోవు శాసనమండలి ఖాళీలలో సభ్యత్వం కలుగజేసి తమకు సభలోకి స్థానం కల్పించాలని, ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

డీవీసీ అభయ మరణ సహాయ నిధిలో చేరండి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : మండలంలోని విఠంరాజుపల్లి పాల శీతలికరణ కేంద్రంలో బుధవారం ఏపీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘముల వేతన కార్యదర్శులు సమావేశం జరిగింది. ఎండ్లూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గౌరవ వేతనములు సంఘం డెయిరీ డైరెక్టర్ వినుకొండ పాల శీతలీకరణ కేంద్రము మేనేజర్ మాట్లాడుతూ డీవీసీ అభయ మరణ సహాయ నిధి, రిటైర్మెంట్ పథకములో చేరవలసినదిగా కోరారు. రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆలూరి రమణయ్య మాట్లాడుతూ డీవీసీ అభయ మరణ సహాయ నిధి కింద రూ.14,65,000లు రిటైర్మెంట్ పథకం క్రింద వయసు సర్వీసు ప్రతిపాదికన మరో రూ.10 వేలు ఇచ్చే ఏర్పాటు చేయుచున్న సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు జిల్లా వర్కర్ల యూనియన్ తరపున ధన్యవాదములు తెలిపారు.

ఈ సమావేశంలో బ్రాంచ్ యూనియన్ కార్యదర్శి పసుపులేటి సుబ్బారావు, ఫీల్డ్ కోఆర్డినేటర్ జి.రామకోటయ్య, గడిపూడి అంజనేయులు, కె.నాగ ప్రభు, ఆలూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సెర్టిఫికెట్లు పోయినవి

గురజాల పట్టణానికి చెందిన **ముప్పిరి రేష్మ** 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ సర్టిఫికెట్లు గుంటూరు నుండి గురజాల బస్ లో వస్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో **85209 05994**కి ఫోన్ చెయ్యగలరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల వారి కోర్టు నందు
I.A.1097/2016, OS. 21/2016
బిట్వీన్ :
జాజుల బుగ్గ మల్లమ్మ భర్త వీరయ్య -పిటీషనర్/వాది.
వర్సెస్,
1. తెల్లబాటి కొండలు (లేటు) - R1/D1
2. తెల్లబాటి రామాంజనేయులు తండ్రి కొండలు - R2/D2
3. తెల్లబాటి శారద భర్త కొండలు - R3/D3
4. తెల్లబాటి అంజలి తండ్రి కొండలు - R4/D4

పైన తెలిపిన రెస్పాండెంట్‌లు D.No: 10-153, 17వ వార్డు, మాచర్ల.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్స్ **2,3,4** వారలకు **ఐ.ఎ 1097/2016** లో ఎన్ని పర్యాయాలు కోర్టు నోటీసులు అందు నిమిత్తం బేటాలు చెల్లించి ననూ, బుద్ధిపూర్వకంగా నోటీసులు తీసుకొనక కాల యాపన చేయుచున్నారు. కావున ఈ పేపరు ప్రకటనే నోటీసులుగా భావించి **ది.1-3-2023**న **ఉదయం 10:30 గంటలకు** మీరు కోర్టులో హాజరు అయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
వాయిదా ది.01-03-2023.

గంగుల శ్రీనివాసరావు, న్యాయవాది.
సెల్ : 9949436276.
మాచర్ల - 522426.

Notice
IN THE COURT OF THE HON'BLE X ADDL. DIST. JUDGE::GURAZALA
M.V.O.P.No: 18 / 2021
Between:
Penugondla @Penugonla Malleswari & Others -Petitioners
And
Patan Bude Saheb & Others - Respondents
To,
R-1 :Patan Bude Saheb, S/o. Hussain, R/o. Guttikonda(Vil), Piduguralla Mandal, Guntur Dist. (**Driver of the Lorry bearing No: AP-7 Y-3660)**

పై నెంబరు **O.P.**ని పిటీషనర్లు యాక్సిడెంటులో శివయ్య మరణించినందున నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసు కొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది:27-02-2023** కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున **ఉ.గం.10-30 ని.**లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:27-02-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మండపాటి శ్రీనివాసరెడ్డి, పిటీషనర్స్ తరపు అడ్వకేట్, గురజాల,
సెల్: 98660 49060

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:49/2013
బిట్వీన్:
దమ్మాటి మస్తానమ్మ @ పెద మస్తానమ్మ - వాది
మరియు
లంకపల్లి నాగేశ్వరరావు వగైరాలు - ప్రతివాదులు
టు,
డి-7: లంకపల్లి నాగేశ్వరరావు, తండ్రి. లేటు సాంబ శివరావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు, గణపవరం గ్రామము, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా (ప్రస్తుతం పల్నాడు జిల్లా)
డి-9 :లంకపల్లి మధుసూధన రావు, తండ్రి. లేటు సాంబశివరావు, నివాసం. శివాలయం రోడ్, రైస్ మిల్లు ఎదురు, పెదకాకాని (గ్రామం&పోస్టు & మం) గుంటూరు జిల్లా, ప్రస్తుతం: ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు అధికారు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల, గుంటూరు.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service పేపరులో ప్రకటన ద్వారా ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు **ది:01-03-2023**న **ఉ. గం.10-30ని.**లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా తేది: 01-03-2023,
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కాజ భరద్వాజ, వాది తరపు అడ్వకేట్, గుంటూరు, సెల్: 9440249490

ఆశా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు రెండవ గ్రామ సచివాలయ పరిధిలోని ఆశా కార్యకర్త పోస్టు భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దగ్గుబాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు బి.స్రవంతి బుధవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి, 25 నుండి 45 ఏళ్ళ వయస్సు ఉన్నవారు ఈనెల 12వ తేదీ లోపు పీహెచ్‌సీలో సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తులు అందించాలని ఆమె కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - యద్దనపూడి : స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది బుధవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 21 మంది విద్యార్థులకు ఎత్తు , బరువు, రక్త శాతం పరీక్షించారు. వైద్య సిబ్బంది మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఆహారం పాలు, పండ్లు, ఆకు కూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. జింక్ ఫుడ్, బేకరీ ఉత్పత్తులు , శీతల పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. హెచ్‌ఎం రావి శ్రీనివాసరావు, తిరుమల దేవి, శోభారాణి, శిరోమణి, ఆది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ ఆధ్వర్యంలో అడుసుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి సమస్యలు ఉన్నవారికి బుధవారం రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. రోటరీ ప్రతినిధులకు హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వర్లు ధన్యవాదములు తెలిపారు. రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్వయం సహాయక సంఘాల ఆర్థికవృద్ధి సాధించాలి

విశాలాంధ్ర - అద్దంకి : ఎస్సీ,ఎస్టీ స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న ఉన్నతి పథకం ద్వారా మార్కెటింగ్ సదుపాయాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకొనుట ద్వారా ఆర్థికభివృద్ధి సాధించేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వైఎస్సార్ క్రాంతి పదం ఏపీఎం కోటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పదం కార్యాలయం నందు ఆదివాసీ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన సదస్సు జరిగింది. ఉన్నతి,ఆసరా పథకాల ద్వారా ఆహార ఉత్పత్తులు తయారు చేసుకునే లఘు పరిశ్రమల ద్వారా ఆర్థికంగా స్థిరపడేందుకు ఎస్సీ,ఎస్టీ స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికఅభివృద్ధి వైపు పయనించాలన్నారు. కార్యక్రమంలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్ బాపట్ల జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు,వైఎస్సార్ క్రాంతి పదం కమ్యూనిటీ కోఆర్డినేటర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లైన్ ఇన్‌స్పెక్టర్‌పై దాడి

విశాలాంధ్ర - అద్దంకి : కరెంట్ మీటర్ల చెకింగ్‌కు వెళ్లిన విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌పై గృహ యజమాని దాడిచేసి గాయపరచిన సంఘటన మండలంలోని కలవకూరులో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు సాత్‌పడి వెంకటేశ్వర్లు బుధవారం ఉదయం కలవకూరు గ్రామంలో డివిజన్ రైట్స్‌లో భాగంగా గ్రామంలోని పల్లె ఆదిరెడ్డి గృహం వద్ద కరెంట్ మీటరు చెకింగ్ చేస్తుండగా ఆదిరెడ్డి.. లైన్‌ఇన్‌స్పెక్టర్‌ను పెనాల్టీలు వేస్తున్నారంటూ బూతులు తిడతూ కర్రతో కొట్టి గాయపరిచారు. లైన్‌మెన్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై ఆదిలక్ష్మి తెలిపారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం పోలీసు సిబ్బందికి గ్రీవియన్స్ డే నిర్వహించారు. ఇటీవల గుంటూరు, పల్నాడు జిల్లాల నుండి బాపట్ల జిల్లాకు వచ్చిన సిబ్బంది 75 మంది సిబ్బంది వారి వ్యక్తిగత సమస్యలు, కుటుంబ సభ్యుల ఆరోగ్యపరమైన సమస్యల కారణంగా బదిలీలపై ఎస్పీకి విన్నవించారు. సమస్యలు విన్న ఎస్పీ కొన్ని పరిష్కరించగా మిగిలిన సమస్యలను డిపిఒ అధికారులను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెలలో ఒకరోజు గ్రీవియన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రీవియన్స్ డే రోజు పోలీస్ సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలపవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సీఐ ఏ. శ్రీనివాస్, డిపిఓ ఏ సెక్షన్ సూపరింటెండెంట్ షేక్.కరీముల్లా ఖాసీం సిబ్బంది ఉన్నారు.

మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బుధవారం నిజాంపట్నం గ్రామ పరిధిలోని పామర్తి రొయ్యల చెరువుల వద్ద జరిగింది.నిజాంపట్నం ఎస్ఐ ఎస్.రమేష్ కథనం ప్రకారం నిజాంపట్నం గ్రామ పరిధిలోని పామర్తి రొయ్యల చెరువుల వద్ద సుమారు 43 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి విగత జీవిగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు బుధవారం నిజాంపట్నం పోలీసులకు సమాచారం అందించారు.దీంతో నిజాంపట్నం ఎస్ఐ ఎస్.రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

జగన్‌కు వణుకు పుట్టిస్తున్న లోకేశ్ పాదయాత్ర

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిస్తుందని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు చౌటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 14వ వార్డులో బుధవారం రాత్రి నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి వైసిపి పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూల్చివేతలు, బెదిరింపులు, అక్రమ అరెస్టులు, హత్యా రాజకీయాలతో కాలం గడుపుతున్నారని ఆయన ఆరోపించారు. పరిపాలించడం చేత కాక ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యువ నాయకుడు లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రకు అడుగడుగున అడ్డంకులు సృష్టించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓడిపోతామనే భయంతో జగన్‌మోహన్‌రెడ్డి అవాంతరాలు కల్పిస్తున్నారన్నారు. అక్రమ అరెస్టులు, బెదిరింపులకు బయపడేదిలేదని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని శ్రీనివాసరావు చెప్పారు. ఇంటింటికి వెళ్ళి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, కుక్కల వెంకటేశ్వరరావు, ఆదిన బసవపున్నయ్య, కంభం సుధీర్, గాత్రం నారాయణ, పి. పున్నారావు, సత్యనారాయణ, కె. లోకానంద్, నాగేశ్వరరావు, వలీ పాల్గొన్నారు.

యాత్రికుల భద్రతకు వాచ్‌టవర్లు దోహదం

విశాలాంధ్ర - బాపట్ల : సూర్యలంక బీచ్‌కు వచ్చే యాత్రికుల భద్రత కోసం వాచ్ టవర్స్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. సూర్యంక సముద్రతీరంలో బుధవారం మూడు పోలీస్ వాచ్ టవర్ల నిర్మాణానికి ఎస్పీ వకుల్‌జిందాల్, ఎమ్మెల్యే కోన రఘుపతిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో యాత్రికులు సూర్యలంక బీచ్‌కు వస్తుంటారని సముద్ర స్నానాలు ఆచరిస్తున్న యాత్రికులను పర్యవేక్షించేందుకు వాచ్‌టవర్లు ఎంతో దోహదపడతాయన్నారు. ఏదైనా ప్రాంతంలో టూరిజం అభివృద్ధి జరగాలంటే ఆ ప్రాంతంలో రక్షణ వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలనే ఉద్దేశంతోనే సూర్యలంక ప్రాంతంలో పోలీసు నిఘానేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పోలీస్ వాచ్ టవర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.

విశాఖ ఆర్కే బీచ్‌లో ఉన్న విధంగా సూర్యలంక బీచ్‌లో కూడా వాచ్ టవర్స్ నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతికి తెలపగా సానుకూలంగా స్పందించి 3 వాచ్ టవర్లను ఏర్పాటు చేయటానికి సుముఖత చూపించారన్నారు. త్వరలో టూరిజం డెవలప్ చేయడం కొరకు టూరిస్ట్ పోలీస్ అనే కాన్సెప్ట్ ఆవిష్కరించబోతున్నట్లు టూరిస్ట్ పోలీస్ యాత్రికులని గైడ్ చేయడం కొరకు వాళ్ళ రక్షణ అవసరాల కొరకు యాత్రికులకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.

బాపట్ల శాసనసభ సభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల పరిధిలోని సూర్యలంక బీచ్‌లో యాత్రికులకు రక్షణ ప్రమాణాలు పెంచుట కొరకు ఎస్పీ ప్రతిపాదన చేయగా బిల్డర్స్ అసోసియేషన్ నుండి గుండ్రెడ్డి శివ, బాపట్ల రైస్ మిల్లర్ అసోసియేషన్ , గోల్డెన్ సాండ్స్ రిసార్ట్స్ సహకారంతో నిర్మాణం చేపట్టనున్నారన్నారు. సూర్యలంక ప్రాంతం హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంలో అనేకమంది యాత్రికులు వస్తుంటారని నిర్మించబోయే వాచ్ టవర్లను వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా ప్రతిష్టంగా నిర్మించనున్నట్లు తెలిపారు. దీంతో సూర్యలంకలో యాత్రికుల సంఖ్య పెరిగి టూరిజం అభివృద్ధి చెంది ప్రజలకు జీవనోపాధి కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి. మహేష్, బాపట్ల డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, ఎస్‌బి సీఐ శ్రీనివాస్ , బాపట్ల రూరల్ సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి , బాపట్ల పట్టణ సీఐ పి.కృష్ణయ్య తదితరులున్నారు.

భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మాణం వేగవంతం చేయాలని అవసరమైతే పంచాయతీ నిధుల నుండి ముందస్తు నిధులు కొంతమేర ఇస్తామని ఎంపీడీవో సిహెచ్.కృష్ణ సూచించారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పేద,బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తుగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు.జగనన్న కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లను త్వరితగతిన లబ్దిదారులు పూర్తి చేసే విధంగా గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు సొరవ చూపాలన్నారు.స్కూల్లో మధ్యాహ్నం భోజన పథకంలో అవకతవకలకు పాల్పడకుండా ఉండేందుకు సర్పంచులు,ఎంపీటీసీలు,అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు.ఏ అధికరి అయినా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈవోపీఆర్డి సీతామాలక్ష్మి మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు.గ్రామాలలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న పారిశుద్ధి కార్యక్రమాలపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.కొద్దిమంది సర్పంచులు మాత్రమే పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మరి కొంతమంది సర్పంచులు పారిశుధ్యం పై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్యం పై సర్పంచులు ఎంపీటీసీలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ సమావేశానికి జడ్పిటిసి చింతల.అంజలి,వైస్ ఎంపీపీ ఇప్పల.వెంకటసుబ్బారెడ్డి, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు,సర్పంచులు హాజరయ్యారు.

చంద్రబాబు పాలనలో విదేశీ విద్యకు ప్రాధాన్యం

విశాలాంధ్ర - చీరాల : టీడీపీ పాలనలో చంద్రబాబు విదేశీ విద్యకు అధిక ప్రాధన్యం ఇవ్వగా నేటి జగన్ పాలనో విదేశీ విద్యను విస్మరించారని టీడీపీ ఇంచార్జీ మాలకొండయ్య తెలిపారు. ఎస్సి,ఎస్టీ, బీసీ,మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్య పథకాన్ని దూరం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ స్థానిక ముక్కోణం పార్క్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ను టీడీపీ నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ టీడీపీ హాయంలో 4923 మందికి విదేశీ విద్యకు ప్రోత్సాహం అందిస్తే నేడు కేవలం 213 మందికి మాత్రమే జగన్ ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని విమర్శించారు. విదేశీ విద్యకు ఒకోక్కరికి రూ.10 లక్షల చొప్పున 364 కోట్లు ఇచ్చి 15 దేశాలలో చదువుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి కోంద్రు రత్నశేఖర్, కౌతావరపు జనార్దన్,కొమ్మనబోయిన రజని,సుబ్బలక్ష్మి,రాయుడు,పులిపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ కాలేజ్‌లో బెట్టగాన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో అత్యుత్తమ సాంకేతిక విద్యా కేంద్రంగా బాసిల్లుతున్న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి 3,4వ తేదీలలో జరిగే బెట్టగాన్ -2023 నిర్వహించనున్నట్లు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బెట్టగాన్ -2023 పోస్టర్‌ను ఆవిష్కరించారు. కన్వీనర్ ప్రొఫెసర్ డి. నిరంజన్ మాట్లాడుతూ జాతి స్థాయిలో నిర్వహించే టెక్నికల్, కల్చరల్, లిటరరీస్పోర్ట్స్, ఈవెంట్స్ కు, సంబంధించిన పోటీలను నిర్వహించి మార్చి 4వ తేదీన విజేతలగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, సర్టిఫికెట్స్ ను రూ.3 లక్షలకు పైగా నగదు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం అందరినీ అలరించే ప్రత్యేక సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పులనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, అభ్యుదయపదంలో ముందుకు సాగటంకోసమని అన్నారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే ఇటువంటి విలక్షణ కార్యక్రమాలను నిర్వహించడంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎప్పుడు ముందుంటుందన్నారు. బెట్టగాన్ -2023 కి కో కన్వీనర్ డాక్టర్ బి.రత్నసునీల్, ఏ. రామ్మోహన్రావు, షేక్. శబరి, సుల్తాన్, వై.అంకమ్మ చౌదరి వ్యవహరించనున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అంతరాష్ట్ర కరాటేలో జూనియర్, సీనియర్ పోటీలలోగోల్డ్, సిల్వర్ పతాకాలను సాధించిన సాత్విక్, తులసి రామ్, విద్యార్థులకు బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అభినందించారు. హైదరాబాద్ రుద్రమదేవి నేషనల్ చాంపియన్ షిప్ నిర్వహించిన నేషనల్ కరాటే,ఆల్ స్టైల్ ఫైటింగ్ పోటీలలో పాల్గొన్నారు. సాత్విక్ జూనియర్ కటా విభాగంలో స్వర్ణంను, ఫైటింగ్ విభాగంలో స్వర్ణం సాత్విక్ సాధించగా, సీనియర్ ఫైటింగ్ విభాగంలో తులసి రామ్ సిల్వర్ మెడల్‌ను సాధించారు. కోచ్ కె.డి తేజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు ఇమ్మడి శెట్టి శ్రీనివాసరావు,తదితా రులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ' నిర్వీర్యానికి బీజేపీ కుట్ర

విశాలాంధ్ర - కర్లపాలెం : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్ విమర్శించారు. కర్లపాలెం మండలం ఏట్రవారిపాలెం పంచాయితీలో ఉపాధి హామీ పథకం పనులను బుధవారం పరిశీలించి కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో భారీ కోత విధించగా గ్రామీణ ప్రాంతంలో100 రోజులు పని విధానంను ఎత్తివేయాలని చూస్తుందన్నారు. జిల్లాలో ఎక్కడ వందరోజుల పని సక్రమంగా జరగడం లేదని చేసిన పనికి సక్రమంగా కూలీ ఇవ్వడం లేదన్నారు. 100 రోజులు పనికి 5 లేదా 6 రోజులు మాత్రమే చేయిస్తున్నారన్నారు. గత మూడు ఏళ్ల క్రితం చెరువు పని 15 రోజులు చేయించుకొని నేటికి కూలీ నగదు చెల్లించకపోవటం దుర్మార్గమన్నారు.

సోషల్ ఆడిట్‌లో పారదర్శకంగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మహాత్మగాంధి గ్రామీణ ఉపాధి హామి పథకం సోషల్ ఆడిట్ బృందాలు తనిఖీలో పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపిపి డి. లలితకుమారి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సోషల్ ఆడిట్ బృందంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ రీసోర్స్‌పర్సన్ చంద్రమోహన్ మాట్లాడుతూ 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో రూ. 6.50 కోట్లు నిధులు ఖర్చు చేసి 876 పనులను చేపట్టడం జరిగిందన్నారు. సదరు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి చేపట్టిన పనులపై ఆడిట్ నిర్వహిస్తామన్నారు. సామాజిక ఫించన్లు పంపిణీపై కూడా గ్రామాల్లో తనిఖీలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. గ్రామ సభలలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే పరిగణనలోకి తీసుకుంటామన్నారు. డిఆర్‌పిలు ఎం. పెద్దయ్య, చిరంజీవిల ఆధ్వర్యంలో గ్రామాల్లో 3 రోజుల పాటు తనిఖీలు నిర్వహించి నివేదికలను రూపొందిస్తామని చంద్రమోహన్ తెలిపారు. ఎంపిడిఓ జి.చంద్రశేఖర్, జె.ఈ జయచంద్ర, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

కన్నులపండువగా వెంకటేశుడి కల్యాణం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలోని పెదపులివర్రు గ్రామస్తుల ఆధ్వర్యంలో గుత్తావారిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత నరేంద్రస్వామి దేవస్థానం వద్ద నుంచి కోలాట నృత్యాలు, భజన సంకీర్తనలతో స్వామి వార్ల ను వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. గోపూజ, హోమం, శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణాన్ని వేద బ్రాహ్మణులు మేడూరి శ్రీనివాస్ దీక్షితుల బృందం శాస్త్రయుక్తంగా నిర్వహించారు. 21 మంది కళ్యాణ దంపతులచే కళ్యాణాన్ని కనులపండువగా జరిపించారు. గుత్తావారిపాలెం గ్రామం గోవిందనామస్మరణతో మారుమోగింది. వేదిక ముందు భాగంలో శంఖు, చక్రం, గోవింద నామాలను రంగు రంగుల పూలతో సుందరంగా తీర్చిదిద్దారు. జంపని వీరయ్య, తాడేపల్లి వెంకట బసవయ్య, మేకల శ్రీనివాసరావు, పెసర్లంక శ్రీనివాసరావు, గ్రామస్తులు కళ్యాణోత్సవాలను పర్యవేక్షణ గావించారు. భక్తులు అధిక సంఖ్యలో ప్రసాదాలను స్వీకరించారు.

వలంటీర్లకు నియామకపత్రాలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు వలంటీరు పోస్టులకు ఎంపిక అయిన వలంటీర్లకు బుధవారం ఎంపిపి డి.లితకుమారి నియామకపత్రాలను అందజేశారు. ఆళ్ళమూడి -1, ఐలవరం-1లో 1, ఐలవంర -2లో 1, ఓలేరు -1 వంతున నలుగురు వలంటీర్లు ఇటీవల జరిగిన ఖాళీల భర్తి ప్రక్రియలో నియమితులయ్యారు. కేటాయించబడిన కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరవేసేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెద్దిశెట్టి రాంబాబు, మేరుగు రంగారావు, ఎంపిటిసిలు మురుగుడు శ్రీనివాసరావు, నన్నెపాముల చంటి, కార్యదర్శులు ఎ. రమాదేవి, వైసిపి నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీల్డు అసిసెంట్‌పై అభియోగం రద్దు చేయాలి

విశాలాంధ్ర - జె.పంగులూరు : రామకూరు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై ఉన్న అభియోగం తక్షణమే రద్దు చేయాలని కోరుతూ రామకూరు గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో రమణమూర్తిని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఫీల్డ్ అసిస్టెంట్ కొన్ని అక్రమాలకు పాల్పడుతున్నట్లు గత నవంబర్ నెల మూడో తేదీన ఎంపీడీవో కార్యాలయానికి ఒక అర్జీ వచ్చిందని, ఆ అర్జీలో ఉన్న సంతకాలు అన్ని దొంగ సంతకాలేనని తెలిపారు. ఆ సంతకాలు మాకు తెలియకుండానే, మా సంతకాలు అందులో చేశారని, అవి మా సంతకాలు కాదని తెలిపారు. దొంగ సంతకాలు ఉన్న ఆ అర్జీని, తక్షణమే రద్దుచేయాలని కోరుతూ మరో అర్జీని బుధవారం ఎంపీడీవో రమణమూర్తికి అందజేశారు. ఎడవల్లి అశోక్ పాల్గొన్నారు.

నేడు అలకాపురంలో గడపగడపకు...

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం అలకాపురంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ షేక్ బాజీ, ఇంచార్జ్ ఎంపిడిఓ పద్మజ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ అలకాపురం గ్రామంలో నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి హాజరై ప్రభుత్వ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరిస్తారని తెలిపారు.

శ్రీ వీరేశ్వర స్వామి వారి దేవస్థానం - జె.పంగులూరు

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం, జె.పంగులూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వీరేశ్వరస్వామి వారి దేవస్థానము యొక్క ఈ క్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టరు సివిల్ కాంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికి గాను **తేది.09-02-2023 ఉదయం 10 గంటల నుండి ది.21-02-2023 సాయంత్రం 5 గంటల** వరకు దరఖాస్తులు స్వీకరించబడును. **టెండర్ షెడ్యూలు ది.21-02-2023 ఉదయం 10 గంటల నుండి 22-02-2023 సాయంత్రం 5 గంటల** వరకు ఇవ్వబడను.

టెండర్ దరఖాస్తుతో పాటు టెండర్ ధరావతు డిమాండ్ డ్రాఫ్టుగా కాని నగదు చెల్లించి రశీదు జతపరచవలయును. సీల్డ్ కవర్లు **తేది.23-02-2023 ఉదయం 10 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4 గంటలకు** కార్యనిర్వహణాధికారి కార్యాలయం, నందు కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావతు	టెండర్ షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయుకాలము
1.	దేవస్థాన ఆవరణలో నాప ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్ రిపేర్లు	2,50,000/-	2,500/-	500/-	1 నెల

ఏ కారణము చేతనైననూ కారణము తెలుపకుండా టెండర్స్ తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు.

సనిమెళ్ళ కోటిరెడ్డి
కార్యనిర్వహణాధికారి

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

జాతీయ అధ్యక్షులు వడ్లమూడి కృష్ణస్వరూప్

విశాలాంధ్ర - చీరాల : బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా దళిత బహుజన పార్టీ పనిచేస్తుందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూడి కృష్ణ స్వరూప్ అన్నారు.బుధవారం చీరాల అంబేద్కర్ భవన్ లో దళిత బహుజన పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. వడ్లమూడి మాట్లాడుతూ దేశంలోబహుజనులు డెబ్బైశాతం పైగా ఉన్నారని అధికారం మాత్రం అగ్రవర్ణాలు చేతుల్లోనే ఉందని నేటికీ బహుజనులు వారిని అడిగే స్థితిలోనే ఉన్నారని అన్నారు. బహుజనులు రాజ్యాధికారం సాధించే దిశగా చైతన్యం కలిగి ముందుకు రావాలని తాత్కాలికంగా అగ్రవర్ణాలు ఇచ్చే తాయిలాలకు స్వస్తి పలకాలని అన్నారు. దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని,బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

17న చీరాలలో మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర - చీరాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు కృషి చేస్తుందని వైస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఈ నెల 17న జరగనున్న మెగాజాబ్ మేళా గోడపత్రికను ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి, వెంకటేష్ బుధవారం ఆవిష్కరించారు. ఆ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గంటా సుధాకర్, ఉపాధి కల్పన జూనియర్ అధికారి రమాదేవి మాట్లాడుతూ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఉపాధి కల్పన సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 17న ఎన్ఆర్పి మున్సిపల్ హైస్కూల్ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రముఖ బహుళ జాతీయ కంపెనీలు హాజరవుతాయని అన్నారు. పది, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బిటెక్, డిప్లొమా,ఫార్మసీ, పిజి చదువుకుని 18 నుండి 35 ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 9346280289, 8555901198లను సంప్రదించాలన్నారు.

భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,హెల్త్ క్లినిక్ భవనాలను నిర్మాణం వేగవంతం చేయాలని, అవసరమైతే పంచాయతీ నిధుల నుండి ముందస్తు నిధులు కొంతమేర ఇస్తామని ఎంపీడీవో సీహెచ్.కృష్ణ సూచించారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ బడుగు.శ్రీ లక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా అధికారులు ముందస్తుగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. జగనన్న ఇళ్లను త్వరితగతిన లబ్ధిదారులు పూర్తి చేసే విధంగా గ్రామ సర్పంచులు,ఎంపీటీసీలు సొరవ చూపాలన్నారు. మధ్యాహ్నం భోజన పథకంలో అవకతవకలకు పాల్పడకుండా ఉండేందుకు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించా లన్నారు. ఏ అధికారి అయినా అవకతవకలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవోపీఆర్డి సీతామాలక్ష్మి మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు బాపట్ల జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు : బాపట్ల రూరల్, కర్లపాలెం, నగరం, అమృతలూరు, చుండూరు, ఇంకొల్లు, కారంచేడు

గమనిక : ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 96181 98627

రేపల్లె పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

RocNo: 579/2022/E1 Dt : 08-02-2023

రేపల్లె పురపాలక సంఘములో MPLADS RS 2021-22 నిధుల నుండి మొత్తము 1 వర్క్ ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్ ఫమ్ పై టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు టెండర్లు సంబంధించిన వివరములు www.apeprocurment.gov.in వెబ్ సైట్ నందు చూడవచ్చును.

ఎస్టిమేట్ విలువ	: రూ. 5.00 లక్షలు
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ప్రారంభం తేది	: ది.08-02-2023 సా॥గం॥ 05.00ల నుండి
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ముగింపు తేది	: ది.23-02-2023 సా॥గం॥ 03.00ల వరకు
బిడ్ దాఖలు ముగింపు తేదీ	: ది. 23-02-2023 సా॥గం॥ 03.30ల వరకు
బిడ్ ఓపెన్ చేయు తేది	: ది. 23-02-2023 సా॥ గం॥ 03.31ల నుండి

సంప్రదిచవలసిన చిరునామా : కమీషనర్ , రేపల్లె పురపాలక సంఘము, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్ నెం: 9849907936.

కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము

శ్రీ చెన్నకేశవ & సీతారామ స్వామి వారి దేవస్థానం - నూతలపాడు

టెండరు ప్రకటన

బాపట్ల జిల్లా, పర్చూరు మండలం, నూతలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవ & సీతారామ స్వామి వార్ల దేవస్థానము యొక్క ఈ క్రింది పనులకు గాను 5వ తరగతి రిజిష్టరు సివిల్ కాంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికి గాను **తేది.09-02-2023 ఉదయం 10 గంటల నుండి ది.21-02-2023 సాయంత్రం 5 గంటల** వరకు దరఖాస్తులు స్వీకరించబడును. **టెండర్ షెడ్యూలు ది.21-02-2023 ఉదయం 10 గంటల నుండి 22-02-2023 సాయంత్రం 5 గంటల** వరకు ఇవ్వబడను.

టెండర్ దరఖాస్తుతో పాటు టెండర్ ధరావతు డిమాండ్ డ్రాఫ్టుగా కాని నగదు చెల్లించి రశీదు జతపరచవలయును. సీల్డ్ కవర్లు **తేది.23-02-2023 ఉదయం 10 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4 గంటలకు** కార్యనిర్వహణాధికారి కార్యాలయం, నందు కార్యనిర్వహణాధికారి వారిచే టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావతు	టెండర్ షెడ్యూలు ఖరీదు	పనిపూర్తి చేయుకాలము
1.	ప్రదక్షణ మార్గము సి.సి.ఫ్లోరింగ్	2,50,000/-	2,500/-	500/-	2 నెలలు

ఏ కారణము చేతనైననూ కారణము తెలుపకుండా టెండర్స్ తిరస్కరించు అధికారము కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు.

సనిమెళ్ళ కోటిరెడ్డి
కార్యనిర్వహణాధికారి